# డా. బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం-శ్రీకాకుళం

(Accredited with NAAC 'B' Grade, UGC-12(B), 2(F) Recognised and ISO 9001:2015 Certified)

# Dr.BRAU News Recap

(Bi-Lingual In - House Journal)

ESTD.2008



ETCHERLA - SRIKAKULAM, (A.P.) INDIA-532410 **DECEMBER - 2024** Tel.No.08942-240900, www.brau.edu.in




## తెలుగు భాష పరిరక్షణ బాధ్యత అందరిది

### డా. బిఆర్‌ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్. రజని

ఎంతో విశిష్టమైన, చారిత్రాత్మకమైన తెలుగు భాష పరిరక్షణకు ప్రతి ఒక్కరి కృషి అవసరమని డా.బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్. రజని అభిప్రాయపడ్డారు. విజయవాడలో జరిగిన ఆరవ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో భాగంగా మహిళా ప్రతినిధుల సదస్సులో డిసెంబర్ 28వ తేదీన పాల్గొని ఆమె ప్రత్యేక ప్రసంగం చేశారు. తెలుగుభాష ప్రతిష్ట మరింతగా పెరిగేందుకు ప్రసార మాధ్యమాలు, ప్రచురణ సంస్థలు, విద్యాలయాలుతో పాటు కుటంబ, సామాజిక వ్యవస్థలు కూడా చురుకుగా భాగస్వాములు కావాలని కోరారు. అకడమిక్ పుస్తకాలు ఆంగ్లంతో పాట తెలుగులోనూ



అందుబాటులోకి రావాలన్నారు. ఇతర భాషల్లో ఉన్న సాంకేతిక, శాస్త్ర, సామాజిక శాస్త్రాలు తెలుగులోకి అనువాదం చేసిన వారికి అధ్యాపక ఇంటర్వ్యూలు, యూనివర్సిటీ పదోన్నతల్లో ప్రాధాన్యత ఇచ్చినట్లయితే తెలుగు మరింతగా పరిఢవిల్లుతుందన్నారు. ఎందరో మహిళలు విజ్ఞాన వంతులుగా, విద్యా వేత్తలుగా రాణిస్తున్నారని, వారి మాతృ భాష అభ్యున్నతికి ఎంతగానే కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా వీసీ ఆచార్య రజని పేర్కొన్నారు. ఈ మహాసభల గౌరవధ్యక్షులు, శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్, కార్యనిర్వాహక అధ్యక్షులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌లు వీసీ ఆచార్య రజనికి ఈ సందర్భంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కాగా, ఈ తెలుగు మహాసభల్లో, భారత సుప్రీంకోర్టు పూర్వ ఛీఫ్ జస్టిస్ ఎన్.వి.రమణను, వీసి రజని కలిసి తెలుగు భాషకు చేస్తున్న కృషికి తన ప్రశంసలు తెలిపారు.

## International workshop



The experts from the Medical sciences and academic institutions opined that Botechnology studies are, becoming multi-beneficial for many scientific, medical, environmental, agricultural and other fields. Department of Bio technology, Dr. B.R.Ambedkar University Srikakulam organized an international workshop on "Innovations of Biotechnology transforming Medical Science and Developments in Global Health" on Dec 9th, 2024. Prof. Chelikani Prashen, faculty, Department of Health Science, University of Manitoba, Canada who delivered the keynote address in this program said that with technological progress, Bioscience research is breaking new ground. Digital technology can be used as a fuel in new and extraordinary ways to fight global diseases and health challenges. He said that the new vaccines being developed by the field of biotechnology are helping to curb many diseases today.

Dr G.Poornachandra Nagaraju, Professor of Haematology and Oncology, University of Alabama, USA who participated as a special guest in virtual mode. He said that the researches and their results are useful in the field of biotechnology to provide healthy and better lives

(Continue on 2th page)

## ‘న్యాయచట్టాల్లో అనివార్యమవుతున్న మార్పులు’

### డిఎస్ఎన్ఎల్‌యు వైస్-ఛాన్సలర్ ఆచార్య డి. సూర్యప్రకాశరావు




భారత రాజ్యాంగంలో వస్తున్న సవరణలు వలె... సమాజ శ్రేయస్సు, దేశ భద్రత కోసం న్యాయచట్టాల్లో కూడా మార్పులు అనివార్యమయ్యాయని దామోదర సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం (డిఎస్ఎన్ఎల్‌యు-విశాఖ) వైస్-ఛాన్సలర్ ఆచార్య డి. సూర్యప్రకాశరావు అభిప్రాయ పడ్డారు. డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం రీసెర్చ్ ఫోరమ్ డిసెంబర్ 2వ తేదీన నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని ‘క్రిమినల్ జస్టిస్ అండ్ లా-అండ్ రీసెంట్ ట్రెండ్స్’ అనే అంశంపై కీలకోపన్యాసం చేశారు. బ్రిటీష్ కాలం నాటి పలు చట్టాల్లో స్వల్ప మార్పులు -తరువాయి 2లో

## PM-Usha/RUSH Funds for BRAU

University Grant Commission sanctioned Rs.20 core funds to Dr. B. R. Ambedkar University through the Pradhan Mantri Uchchatar Shiksha Abhiyan (PM-USHA). Under this program, funds have been granted to 61 universities across the country in the first phase. One among the selected 12 universities, is granted UGC funds in the second phase. The universities will continue to receive these funds for next five years to meet the requirements such as the Construction of necessary buildings, establishment of other infrastructural facilities, academic purpose, science laboratires, skill development centres, development of laboratories, play grounds, conference halls and women's dormitory etc. Dr. BRAU is considered to be in the above preferred list based on its backward category. In mean while PM-USHA is a centrally sponsored scheme by Ministry of education to improve the quality and access to higher education in India. The scheme was launched in 2023 as the part of Rashtriya Uchahatar Shiksha Abiyan (RUSH).

## Meet On Vikasit Bharat



Dr.BRAU wants to increase the varsity participation in Vikasit Bharat and Swarnandhra Vision programs suggested by University Vice Chancellor Prof. K. R. Rajani. She addressed a meeting attended by BRAU higher officials, principals, deans and co-ordinators of various departments on Dec 12th. The Hon'ble Vice Chancellor instructed all the varsity administrative and academic offices should serve transparently. The VC said that faculty must attend research forum meetings and attendance rules should be strictly followed. She also added that publication of research articles also should be priority in every academic year. Rector of Varsity Prof.B.Addai, Constituent college Principals Dr. S. Uday Bhaskar, Dr.M.Anuradha, Dr. Ch.Rajasekhara Rao, Academic affairs Dean Dr.K Swapna Vahini were presenting.

## The Swarnandhra Document Release:



Hon'ble Vice-Chancellor of Dr. BRAU Prof. K.R.Rajani attended as a special invitee along with varsity teaching, non-teaching and N.S.S. volunteers in the programme of the 'Swarnandhra Vision Document-2047' released on 13th, Dec in Vijayawada, organised by Government of Andhra Pradesh. The Chief Minister of A.P. Nara Chandrababu Naidu unveiled this vision document, which aims to eradicate poverty, by enriching health, wealth and happiness. On this occasion, the CM suggested that all intellectuals and students should participate in the realization of this vision.

Earlier, Dr. BRAU N.S.S. volunteers reached the stage in a rally along with the varsity faculty Dr. K. Karuna nidhi, Dr. K. Uday Kiran, Dr. M.Sushmareddy, T.Bhavani, KVN Murthy and others participated led by NSS Co-ordinator Dr. D. Vanaja, Swarnandhra varsity Co-ordinator Dr.B.Prakash Babu.

## International workshop

(Continued from 1st page)

to all the people. Studies on recombinant DNA, gene cloning and gene transfer through genetic engineering have increased. He said that the researches being carried out on alternative ways to block various types of cancers that are developing internally are promising.

Dr. BRAU Vice-Chancellor Prof. K.R.Rajani, attended as the chief guest for this workshop. She expressed that the information and results of the studies will benefit the society. Our country needs much more research activity in the genetic related diseases, she added. Srikakulam District Medical and Health Officer Dr. B. Meenakshi said that many new innovations in biotechnology are very useful to eradicate many dangerous diseases. Prof. P.S.P. Dhanunjaya faculty member, Department of Biotechnology, Andhra University said that biotechnology studies are directly and indirectly contributing to the fields of machine learning and artificial intelligence today. The convener of this workshop, Dr BRAU Registrar Prof. P.Sujatha presided this programme. DR BRAU Rector Prof. B. Addaiah, Principals of the University Colleges Dr. S.Udaybhaskar, Dr. M.Anuradha, Dr.Ch. Rajasekhara Rao, Biotechnology department faculty members Dr. N. Lokeshwari, Dr. K. Swapnavahini and others spoke. Union Bank Manager Lakshminarayana, Dr. P. Madhava Rao, research scholars and students are participated.

## 'న్యాయచట్టాల్లో అనివార్యమవుతున్న మార్పులు'

(మొదటి పేజీ తరువాయి)

చేసి ప్రస్తుత ప్రజలకు సరైన న్యాయం అందేలా నూతన చట్టాలకు భారత పార్లమెంట్ ఇటీవల ఆమోదం తెలిపిందన్నారు. ఐపిసి-1860, సిసిపి-1973, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్-1872లకు బదులు భారతీయ న్యాయ సనిహిత, భారతీయ నాగరిక సురక్ష, భారతీయ సాక్షీయ ఆధీన్యము వంటివి ప్రస్తుతం అమల్లోకి వచ్చాయన్నారు. అంతర్జాతీయ ఉగ్రవాదం, దేశ సరిహద్దు సమస్యలు అధికమవడంతో ఐపిసిను మరింత మెరుగుగా సవరణలు చేశారన్నారు. చిన్న దొంగతనాల్లో శిక్షకు గురి అయినవారికి జైళ్లకు తరలించకుండా సామాజిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా న్యాయస్థానాలు సూచిస్తుండటం ఎంతో ఆశాజనకమైన ప్రక్రియ అని అన్నారు.

డా. బిఆర్ఏయూ వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని మాట్లాడుతూ బ్రిటీష్ పరిపాలనా కాలం నుంచి అమలు జరుగుతున్న పలు భారతీయ చట్టాలు, సామాజిక శాస్త్రాలు, సైన్స్ అంశాలుతో మిళితమైనవేని అన్నారు. న్యాయ విద్యను అభ్యషిస్తున్నవారు నూతన చట్టాలుపై సరైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వర్శిటీ రెక్టార్ ఆచార్య బి.అడ్డయ్య, రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. అనురాధ, న్యాయ విద్యా విభాగం సమన్వయకర్త డా. వై.రాజేంద్రప్రసాద్, డా. పి.రవికుమార్ తదితరులు మాట్లాడారు. విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. సభికులు అడిగిన పలు న్యాయ రంగ సంబంధిత సందేహాలను ఈ సమావేశంలో ఆచార్య డి. సూర్యప్రకాశరావు నివృత పరిచారు.



## 'సంకల్పం'

మాదక ద్రవ్యాలు వినియోగాన్ని అరికట్టాలని, వాటి నియంత్రణలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిస్తూ డా. బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం విద్యార్థులు డిసెంబర్ 10వ తేదీన వర్శిటీలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. నార్కో వర్శిటీ నోడల్ అధికారి డా. జె.ఎల్.సంధ్యారాణి పర్యవేక్షణలో.... వర్శిటీ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. డా. బిఆర్ఏయూ వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్. రజని ఈ ర్యాలీను ప్రారంభించి మాట్లాడారు. సామాజిక-అనుసంధాన కార్యక్రమమైన 'సంకల్పం'లో భాగంగా మాదక ద్రవ్యాల రహిత భారత్ లక్ష్యంగా చైతన్య, అవగాహన కార్యక్రమాలు వర్శిటీ చేపడుతుందన్నారు. ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఈ సంకల్పం కార్యక్రమాల్లో డా. బిఆర్ఏయూ చురుకుగా భాగస్వామ్యం కానుందన్నారు. మాదక ద్రవ్యాలు వినియోగం వలన వచ్చే అనర్ధాలుపై జిల్లా స్థాయి పోటీలు వర్శిటీలో నిర్వహించనున్నామని వీసీ తెలిపారు. వర్శిటీ రెక్టార్ ఆచార్య బి. అడ్డయ్య, రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. అనురాధ, వర్శిటీ యాంటీ డ్రగ్ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 2025లో వర్శిటీ ప్రగతికి సమిష్టిగా కృషి చేద్దాం



2025 సంవత్సరానికి సంబంధించి, డా. బి.ఆర్. అంబేద్కర్ యూనివర్శిటీ క్యాలెండర్ మరియు డైరీలను 'వర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్. రజని డిసెంబర్ 31వ తేదీన ఆవిష్కరించారు. ఈ నూతన సంవత్సరంలో, డా. బిఆర్ఏయూతో పాటు అనుబంధ కళాశాలలు మరింతగా ప్రగతి సాధించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. 2025లో డా. బిఆర్ఏయూ అభివృద్ధికి అందరూ సమిష్టగా కృషి చేయాలని వీసీ కోరారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో వర్శిటీ రెక్టార్ ఆచార్య బి.అడ్డయ్య, రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత, ఎస్.ఓ. డా. కె.సామ్రాజ్య లక్ష్మీ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. ఉదయ్ భాస్కర్, ఐక్యూఏసి కో -ఆర్డినేటర్ డా. ఆర్. తిరుపతిరావు, అధ్యాపకులు డా. జి.ఎల్.వి.ప్రసాద రావు, డా. కె. ఉదయికిరణ్ లు పాల్గొన్నారు.

## Christmas Fest - 2024



మానవత్వమే ప్రజలందరి మతం కావాలని, ఏ మత సందేశమైన సోదర భావాన్ని, సమాజ శ్రేయస్సును కాంక్షించేదిగా ఉండాలని డా. బిఆర్ఏయూ వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్. రజని అభిప్రాయపడ్డారు. ప్రతీ ఏటా మాదిరిగానే, వర్శిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో డిసెంబర్ 21వ తేదీన సాయంత్ర సమయంలో కేంపస్‌లో సెమిక్రిస్మస్ కార్యక్రమం వేడుకుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీసీ పాల్గొని మాట్లాడారు. ఓర్పు, సహనం, శాంతి, దయ లక్షణాలు కలిగి ఉంటే అన్ని మతాల సమానంగా గౌరవిస్తాయని, దానికి మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ జీవితం మంచి ఉదాహరణనని అన్నారు. విభిన్న సంస్కృతులు, ఆచార వ్యవరాలున్న భారత్, ఒక వసుదైక కుటుంబంగా ప్రపంచానికి ఆదర్శ నీయంగా నేడు నిలుస్తుందన్నారు. 'వర్శిటీ రెక్టార్ ఆచార్య బి. అడ్డయ్య మాట్లాడుతూ పరులకు ఉపయోగ పడి, నీతి నియమాలతో ప్రయాణం చేసిన ఏ వ్యక్తికైనా సమాజం ఆదర్శంగా తీసుకుంటుందన్నారు. 'వర్శిటీ కల్చరల్ కో- ఆర్డినేటర్ డా.కె. ఉదయ కిరణ్, హాస్టళ్ల వార్డెన్లు డా. ఎం. చినసుబ్బారావు, డా. కె. శ్యామల తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## Grand Tributes to Ambedkar



Fraternity of Dr. B. R. Ambedkar University paid the grand tributes to great visionary, father of the Indian Constitution Babasaheb Ambedkar on the occasion of his 68th death anniversary on Dec 6th. Hon'ble Vice Chancellor of Dr. BRAU Prof. K.R.Rajani said that in this programme, Ambedkar was a great leader who worked for the welfare and development of all the people of the country. She explained the inspiring aspects of Ambedkar's life to the students. This programme held under the auspices of Dr. BR Ambedkar Study Center of the University. Varsity Rector Prof. B. Addai, Registrar Prof. P Sujatha, Principals of varsity colleges Dr. M. Anuradha, Dr. Ch.Rajasekhar Rao, S.O. Dr. K.Samrajya Lakshmi, Ambedkar Study Centre Director Dr. G. PadmaRao, faculty member and others participated.

## Doctorate in Biotechnology



Dr.B.R.A.U. Vice Chancellor Prof.K.R. Rajani handed over the proceeding orders of Doctor of Philosophy degree to Nakka Shimmanna on Dec 4th. He did his research work in the area of Biotechnology. Which he was awarded under the supervision of Dr. S.Uday Bhaskar, Principal, College of Science on "Study on salinity tolerant plant growth promoting bacterium Rhizobium and their effect on rice". His research articles have been published in international journals. On this occasion, Hon'ble Vice Chancellor Prof. K.R. Rajani, Registrar Prof. P. Sujatha and other faculty members congratulated to him. The awardee currently working in Food Corporation of India. Family members and Waddivada (Santabommali Mandal) villagers expressed their happiness of laurels on this occasion of Nakka Shimmanna's doctorate.

# 'స్వయమ్-ప్లస్' పై సమీక్షలు

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ప్రారంభించిన 'స్వయమ్(స్టడీ వెబ్స్ ఆఫ్ యాక్టివ్ లెర్నింగ్ ఫర్ యంగ్ ఎస్పైరింగ్ మైండ్స్)- ప్లస్' కోర్సుల్లో విద్యార్థుల నమోదు, వాటి పర్యవేక్షణ తదితర అంశాలపై మద్రాస్ ఐఐటికు చెందిన ప్రొఫెసర్ ఆర్.సారథి సమీక్ష డిసెంబర్ 10వ తేదీన జరిపారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల వైస్-ఛాన్సలర్‌లు, ఉన్నతాధికారులకు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడారు. అంతకుముందు ఇదే తరహా సమీక్ష నవంబర్ 27వ తేదీన జరిగింది.

ఉపాధి మరియు వృత్తిపరమైన అభివృద్ధి కేంద్రీకృత విద్యా కార్యక్రమాల నిర్వహణకు ఉద్దేశించిన స్వయమ్ ప్లస్ అమలుకు మద్రాస్ ఐఐటిను నోడల్ ఎజెన్సీగా కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిందని ఆయన అన్నారు. స్వయమ్-ప్లస్ విద్యా కార్యక్రమంలో భాగంగా మూడు, ఆరు నెలల వ్యవధిగల ఉపాధి సహిత స్వల్ప కాలిక కోర్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఆమోదంతో ఆయా కోర్సుల్లో ఈ తరహా అంశాలు జోడించడానికి వర్సిటీలు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎంఎస్సీ (ఫిజిక్స్), ఈసిఈ, మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు 14 రోజుల ఉపాధికల్పన కోర్సును మద్రాస్ ఐఐటి అందిస్తుందని, దీనికి కోర్సు ఫీజు, వసతి తదితర మిళితంగా



సుమారు 25వేల రూపాయులు విద్యార్థులు ఫీజుగా చెల్లించాల్సి ఉంటుందని ఆ సందర్భంగా ప్రొఫెసర్ ఆర్.సారథి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో డా. బి.ఆర్. అంబేద్కర్ యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్. రజిని, వెర్చ్యువల్ మోడ్‌లో ఎచ్చెర్ల కేంపస్ నుంచి పాల్గొన్నారు.

**అనుబంధ కళాశాలలతో..** ఇదే అంశంపై వర్సిటీ అనుబంధ కళాశాలలతో డిసెంబర్ 23వ తేదీన వెర్చ్యువల్ మోడ్‌లో సమీక్షా సమావేశాన్ని డా.బిఆర్ఏయూ నిర్వహించింది. కళాశాలల ప్రతినిధులను ఉద్దేశించి వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్. రజిని మాట్లాడారు. 'స్వయమ్-ప్లస్'లో విద్యార్థులు నమోదు పెరిగేలా దిశానిర్ధేశం చేయాలని సూచించారు. చదువుతున్న డిగ్రీతో పాటు ఉపాధి సహిత స్వల్ప కాలిక కోర్సులు నేర్చుకోవడం వలన విద్యార్థుల భవిష్యత్ మరింత ఉజ్వలంగా ఉంటుందన్నారు. వర్సిటీ అకడమిక్ అఫైర్స్ డీన్ డా. కె.స్వప్నవాహిణి, స్వయమ్-ప్లస్ కోఆర్డినేటర్ గణేష్‌బాబు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# దివ్యాంగుల అధ్యయన కేంద్రం వర్సిటీలో ఏర్పాటు



డా. బి.ఆర్. అంబేద్కర్ యూనివర్శిటీలో నూతనంగా 'దివ్యాంగుల అధ్యయన కేంద్రం'ను ఏర్పాటు చేశారు. భారతీయ పునరావాస కేంద్రం (ఆర్‌సిఐ) మార్గదర్శకంలో దక్షిణ భారత దేశంలోనే మొదటిసారిగా ఇటువంటి కేంద్రం డా. బిఆర్ఏయూలో ఏర్పడింది. వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని డిసెంబర్ మూడో తేదీన జరిగిన ఒక కార్యక్రమంలో వీసీ ఆచార్య కె. ఆర్. రజని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృత్తి విద్యా పునరావాస కేంద్రంగా, ఇది దివ్యాంగులను భవిష్యత్‌లో సేవలను అందించనుందని తెలిపారు. డా. ఎన్.వి. స్వామినాయుడును ఈ కేంద్రానికి డైరెక్టర్‌గా నియమించడం జరిగిందన్నారు.

అనంతరం, వర్సిటీ ప్రత్యేక విద్యా విభాగం ఆధ్వర్యంలో జరిగిన 'అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం'లో ముఖ్యఅతిథిగా వీసీ మాట్లాడారు. జీవితంలో శారీరక, మానసిక అవంతరాలను దివ్యాంగులు ఎదుర్కొంటున్నారని, వారికి చేదోడుగా ఉండాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. దివ్యాంగులు కూడా సామాజిక, కుటుంబ వ్యవస్థలో భాగమేనని, పలు చట్టాలు వారికి కల్పించిన హక్కులను అందరూ గౌరవించాలని, వారికి చేసే సేవను దైవ్యకార్యంగా భావించాలని వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని సూచించారు.

కీలకోపన్యాసం చేసిన జిల్లా సమగ్ర విద్యా సమన్వయకర్త బి. గోవిందరావు మాట్లాడుతూ పాశ్చత్య దేశాలు కంటే దివ్యాంగులకు పూర్తి స్థాయిలో ఆహ్లాదకర వాతావరణం కల్పించడంలో భారత్ కొద్దిగా వెనుకబడి ఉందన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా జిల్లాలో దివ్యాంగుల పేర్లు నమోదు చేయడం జరిగిందని, ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి సుమారు 5,900 మందికు పలు రకాల సేవలు అందించడం జరిగిందన్నారు. 650 మంది దివ్యాంగులకు పాఠశాలల్లో చేర్చించి లైఫ్‌స్కిల్స్, ఎడ్యుకేషన్ స్కిల్స్ నేర్పిస్తున్నామన్నారు. అనేక మందికి వారి ఇండ్లకు వెళ్లి విద్యా సేవలు పలువురు ఉపాధ్యాయులు అందిస్తున్నారన్నారు. 2019 రైట్ టూ పెర్సన్ విత్ డిజాబల్డ్ చట్టం కింద 21 హక్కులు వారికి వర్తిస్తున్నాయన్నారు. దివ్యాంగులు వివక్షత అనేక చోట్ల నేటికీ కనిపిస్తుందని.... తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా తీసుకొని వారికి ప్రేమాభిమానాలు పంచాలని గోవిందరావు కోరారు.

వర్సిటీ రెక్టార్ ఆచార్య బి.అడ్డయ్య, రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాళ్లు డా. ఎం.అనురాధ, ప్రత్యేక విద్యా విభాగం సమన్వయకర్త డా. ఎన్.వి. స్వామినాయుడు తదితరులు మాట్లాడారు. విభాగం అధ్యాపకులు డి. కృష్ణారావు, కె.సతీష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికు ముందు, వర్సిటీ ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డా. డి.వనజ ఆధ్వర్యంలో ఏడు యూనిట్లు వాలంటరీలు కేంపస్‌లో ర్యాలీ జరిపి దివ్యాంగులకు అందరూ అండగా నిలవాలని నినాదాలు చేసి వర్సిటీలోని డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళిలు అర్పించారు.

# రంగోలి పోటీల్లో ప్రతిభ



డిసెంబర్ 16వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ పశ్చిమబెంగాల్‌లోని బర్ధమాన్ జిల్లాకు చెందిన రాణిగంజ్ కళాశాలలో జరిగిన జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొని కేంపస్‌కు చేరుకున్న వర్సిటీ ఎన్.ఎస్.ఎస్. విద్యార్థుల బృందాన్ని డా. బిఆర్ఏయూ వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్. రజని డిసెంబర్ 30వ తేదీన ప్రత్యేకంగా అభినందించారు. 17 రాష్ట్రాల నుంచి పలు బృందాలు ఈ పోటీల్లో పాల్గొనగా... రంగోలి పోటీల్లో జాతీయ స్థాయిలో రెండవ బహూమతి డా. బిఆర్ఏయూ సాధించింది. ఈ ప్రతిభ కనపరచడం పట్ల ఈ బృంద సభ్యులకు వీసీ ఈ సందర్భంగా ప్రశంసలు తెలిపారు. వర్సిటీకి చెందిన బి. యుమున, ఎస్.కళ్యాణ్, కె.ఝాన్సీ, పి.దేవిక, పి.రమేష్‌లతో పాటు కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల(శ్రీకాకుళం)కు చెందిన ఎస్.షణ్ముక, ఎ.కౌశిక్, జె.లోలాక్షిల బృందం ఈ శిబిరంలో పాల్గొంది. వర్సిటీ ఎన్.ఎస్.ఎస్. యూనిట్-2 పీఓ డా. డి. తాతారావు నేతృత్వంలో విద్యార్థులు ఈ శిబిరానికి హాజరయ్యారు. ఈ అభినందన కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ఆచార్య బి. అడ్డయ్య, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. అనురాధ, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డా. డి. వనజ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.సిహెచ్, రాజశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి స్మారకోపన్యాసం



భారతీయ తత్వశాస్త్రానికి సరికొత్త నిర్వచనం చెప్పిన మహోనీయులు, సామాజిక తత్వవేత్త ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి అని డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని అభిప్రాయపడ్డారు. తన ఆలోచనలు, తాత్విక సిద్ధాంతాలు, రచనలు, ప్రసంగాలుతో ఈ ప్రపంచాన్ని ప్రభావితం చేసిన అత్యంత శక్తిమంతుల్లో ఆచార్య సచ్చిదానంద మూర్తి ప్రముఖులని కొనియాడారు. తమిళనాడు లోని అన్నామలై యూనివర్శిటీలో జరిగిన 98-99 భారతీయ తత్వశాస్త్ర కాంగ్రెస్‌లో డిసెంబర్ 19వ తేదీన వీసీ ఆచార్య కె.ఆర్. రజన పాల్గొని 'ఆచార్య కొత్త సచ్చిదా నందమూర్తి' స్మారకోపన్యాసం చేశారు. బోధన, అధ్యయనాల్లో శాస్త్రీయుతకు, లోతైన విశ్లేషణకు ఆచార్య మూర్తి నిరంతరం పెద్దపీట వేశారన్నారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ తర్వాత అంతటి ప్రపంచ రుషి సచ్చిదానందమూర్తి అని అన్నారు. వైస్-ఛాన్సలర్‌గా, యూజీసీ వైస్-ఛైర్మన్‌గా చేసిన ఎనలేని సేవలకు గుర్తుగా పలు విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లు అందించగా, భారత ప్రభుత్వం 'పద్మవిభూషణ్' అవార్డుతో గౌరవించిందని వీసీ ఆచార్య రజని పేర్కొన్నారు. డిసెంబర్ 18వ తేదీ నుంచి 21వ తేదీ వరకూ కొనసాగిన ఈ కాంగ్రెస్ సమావేశాలుకు ఆచార్య ఎస్.కె.సింగ్(బీహార్), ఆచార్య ఎస్. పన్నీర్‌సెల్వమ్ పర్యవేక్షించగా అన్నామలై వర్శిటీ తత్వశాస్త్ర విభాగం నిర్వహించింది. దేశవ్యాప్తంగా పలు వర్శిటీలకు చెందిన తత్వశాస్త్ర అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొని పలు స్మారకోపన్యాసాలు చేశారు.

# Bio Science research provide solutions to cancer




Prof. P.Sujatha, Registrar, Dr. B.R.Ambedkar felt that the innovations and research activity being carried in the field of Bio sciences is very much helpful to face the health issues at global level. She was participated in a three-day international conference on "Biotechnology, Medicine and Cancer Therapeutics". On December 28th conducted by the Department of Biotechnology, Sri Venkateswara University, Tirupati in association with Alabama Birmingham University (USA). Prof. P.Sujatha participated in the special session and gave her presentation on "Post-surgical, Biochemical and Molecular Factors in Brain, Nervous System Diseases". On this occasion she said that innovations in the field of bio science and vaccines are showing alternative ways to prevent cancer and other diseases. She hoped that this kind of studies, which are very useful to the medical field. The doctors and researcher certentily increse their research activity, she added. The conference discussed on Cancer treatment methods such as target therapy, immune therapy, advanced radio therapy, to find out the disease in early stage, digital health, telemedicine, genomic medicine, industrial biotechnology and other challenges in this area. The convenors of the conference Dr. K.V. Sarita, Head of the Department of Biotechnology, Sri Venkateswara University, Dr. M. Midhun, G.I. Medical Oncology, Dr. G. Poorna Chandra Nagaraju University of Alabama and other participants from across the world participated in this conference.

## అవీ-ఇవీ

- మూడేళ్ల న్యాయవిద్యా కోర్సులో 13 మిగులు సీట్లుకు తక్షణ ప్రవేశాలు (స్పాట్ అడ్మిషన్స్) డిసెంబర్ 20వ తేదీన డా.బి.ఆర్. అంబేద్కర్ యూనివర్శిటీ నిర్వహించింది. లాసెట్-2024లో ర్యాంకు పొంది, మొదటి, రెండు కౌన్సిలింగ్‌లో సీట్లు రాని వారి ధృవీ కరణ పత్రాలు పరిశీలించి ఈ ప్రవేశాలను కల్పించారు. ఈ ప్రవేశాలకు 52 మంది హాజరయ్యారు.
- బీఆర్ఏయూ పరిధిలోని డిగ్రీ 2019 ప్రవేశాల బ్యాచ్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజులు చెల్లించేందుకు గాను 'వర్శిటీ డిసెంబర్ 30 వ తేదీన ప్రకటన విడుదల చేసింది. డిగ్రీ 1, 3, 5 సెమిస్టర్ల పరీక్షలకు ఫీజులు జనవరి 10లోగా చెల్లించాలని యు.జి. ఎగ్జామ్స్ డీన్ డా. జి. పద్మారావు సూచించారు.
- డా. బిఆర్ఏయూ కేంపస్ కళాశాలలకు డిసెంబర్ 23వ తేదీ నుంచి జనవరి 17 వరకూ క్రిస్‌మస్, సంక్రాంతి సెలవులు ప్రకటించారు. అనుబంధ డిగ్రీ, పీజీ, బి.ఇడి. తదితర కళాశాలలకు మాత్రం సంక్రాంతి సెలవులు జనవరి 10వ తేదీ నుంచి ఆ నెల 18వ తేదీ వరకూ ఇచ్చారు.
- తెలుగు ప్రజల కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు అశువులు బాసిన పొట్టి శ్రీరాములుకు డా.బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఘననివాళిలు అర్పించింది. డిసెంబర్ 15వ తేదీన ఆయన వర్ధంతి సందర్భంగా, వర్శిటీ వర్గాలు పొట్టిశ్రీరాముల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా, వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని మాట్లాడారు. వర్శిటీ రెక్టార్ ఆచార్య బి. అడ్డయ్య, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.సిహెచ్. రాజశేఖరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
- డా. బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం నిర్వహించ తలపెట్టిన అంతర్: కళాశాలల సాంస్కృతి ఉత్సవ్-2024 వాయిదా వేశారు. రానున్న ఫిబ్రవరిలో వీటిని నిర్వహించనున్నట్లు, వీటికి సంబంధించిన తేదీలను త్వరలో ప్రకటిస్తామని వర్శిటీ కల్చరల్ కోఆర్డినేటర్ డా. పి.రవికుమార్ తెలిపారు. ఈ వాయిదా మార్పును విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలు గమనించవలచిందిగా ఆయన కోరారు.
- భువనేశ్వర్‌లోని క్రైట్ యూనివర్శిటీలో డిసెంబర్ 24వ తేదీ నుంచి 28 వరకు జరిగిన అఖిల భారతీయ యోగా పోటీల్లో పురుషులు, మహిళల కేటగిరిల్లో డా.బిఆర్ఏయూ బృందాలు పాల్గొన్నాయి.
- కేంపస్‌తో పాటు అనుబంధ కళాశాలలకు చెందిన పీజీ, బిపిఈడి, డిపిఈడి రెండో సెమిస్టర్ పరీక్షా ఫలితాలను డా. బిఆర్ఏయూ డిసెంబర్ 21వ తేదీన విడుదల చేసింది.
- డా.బిఆర్ఏయూ పీజీ మూడో సెమిస్టర్ పరీక్షలు డిసెంబర్ 16నుంచి 23 వరకూ నిర్వహించారు. ఫలితాలను త్వరలో ప్రకటించనున్నారు.
- డా. బిఆర్ఏయూ అనుబంధ కళాశాలలకు చెందిన ప్రథమ సెమిస్టర్ పరీక్షలను జిల్లాలో 55 కేంద్రాల్లో డిసెంబర్ 12వ తేదీ నుంచి నిర్వహించారు. ఇదే సమయంలో బిపిఈడి పరీక్షలు కూడా జరిగాయి.
- డా. బీఆర్ఏయూ రీసెర్చి ఫోరమ్ లెక్చర్ సిరీస్ లో భాగంగా డిసెంబర్ 16వ తేదీన డా.కె. కరుణానిధి (డిసిఎంఎస్) పాల్గొని, మనిలాలో ఇటీవల జరిపిన ఎన్.ఎస్.ఎస్. సాహస శిబిరం విశేషాలు, అనుభవాలను వివరించారు. డిసెంబర్ 23వ తేదీన జరిగిన ఫోరమ్ సమావేశంలో, వర్శిటి హెచ్.బి.ఎస్. మరియు హెచ్.ఎస్.ఎస్. విభాగంకు చెందిన డా. ఎన్. అరుణకుమారి "ఇంపాక్ట్ ఆఫ్ ఇన్నోవేషన్స్ ఆన్ సొసైటి - ఏ కీ పాక్టర్ టూ ఎటెన్ ఎస్.డి.జి.ఎస్" పై మాట్లాడారు. ఫోరమ్ చీఫ్ కన్వీనర్ డా. ఎన్.సంతోష రంగనాధ్ వీటిని పర్యవేక్షించారు.

## క్రీడా సమాచారం :

- పంజాబ్‌లోని గురుకాశీ యూనివర్శిటీలో డిసెంబర్ 26వ తేదీ నుంచి జనవరి 2వ తేదీ వరకూ జరిగిన అఖిల భారత పురుషుల బాక్సింగ్ పోటీలలో డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం తరుపున క్రీడా బృందాలు పాల్గొన్నాయి. పి.జాన్ (వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల, ఎచ్చెర్ల), సిహెచ్. జ్ఞానేశ్వరరావు (ఆదిత్య డిగ్రీ కళాశాల, శ్రీకాకుళం), వై.దిలీప్ (విద్యాధరి డిగ్రీ కళాశాల, శ్రీకాకుళం), పి.ప్రసాద్ (విద్యాధరి డిగ్రీ కళాశాల, శ్రీకాకుళం)లు హాజరుకాగా శాప్ (శ్రీకాకుళం)కు చెందిన ఎం.ఉమామహేశ్వరరావు మేనేజర్‌గా, పి.విశ్వేశ్వరరావు కోచ్‌గా ఈ బాక్సింగ్ బృందానికి నేతృత్వం వహించారు.
  అదేవిధంగా చండీగఢ్ యూనివర్శిటీలో ఫిబ్రవరి 14వ తేదీ నుంచి 20 వరకూ జరగనున్న వుషు (మహిళల) పోటీలకు ఎం. శిరీషా (విద్యాధరి డిగ్రీ కళాశాల, శ్రీకాకుళం), ఆర్. పావని (ప్రతిభ డిగ్రీ కళాశాల, శ్రీకాకుళం) లను ఎంపికచేశారు. శాప్ (శ్రీకాకుళం)కు చెందిన కె.తారకరామ వీరికి కోచ్‌గా వ్యవహరించనున్నారు.
- విజయనగరం జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా లోక్‌సభ సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడును డా. బిఆర్ఏయూ తరుపున వర్శిటీ ఫిజికల్ డైరెక్టర్ మరియు స్పోర్ట్స్ సెక్రటరీ డా. ఎం. శ్రీనువాసరావు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. వర్శిటీ ప్రగతికి ఎం.పి. నిధులు ద్వారా కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.
- డిసెంబర్ 13 నుంచి 16వ తేదీ వరకూ కర్ణాటకలోని మణిపాల్ అకాడమీ-ఉడిపిలో జరిగిన అఖిల భారత అంతర్: జోన్ మహిళ టెన్నిస్ టోర్నీకు పరిశీలకు డిగా డా.బిఆర్ఏయూ క్రీడాశాఖకు చెందిన డా. ఎ. భాస్కర్ హాజరయ్యారు. విశ్వవిద్యాలయాల సంఘం ఈ టోర్నీకు పరిశీలకునిగా నియమించింది.
- డా. బిఆర్ఏయూ తరుపున అథ్లెటిక్స్ విభాగంలో పాల్గొనే అంతర్: వర్శిటీ క్రీడాకారుల ఎంపిక వాయిదా పడింది.
- డిసెంబర్ 25 నుంచి 30 వరకు భువనేశ్వర్‌లోని క్రైట్ యూనివర్శిటీలో జరిగిన అఖిల భారత అథలిటిక్స్ పోటీల్లో 15మంది సభ్యులుగా ఉన్న డా. బిఆర్ఏయూ బృందం పాల్గొంది. 'వర్సిటీ పీడీ డా. ఎం. శ్రీనివాసరావు, రిటైర్డ్ పీడీ టి.రమణ మూర్తిలు వీరికి కోచ్‌లుగా వ్యవహరించారు.

Printed and Published by Prof. P.Sujatha, Registrar, Dr.BRAU-SKL.
Editorial Members: 1. Dr. R.Tirupathi Rao, Co-ordinator, Dept.of JMC. 2. Dr. G.L.V. Prasada Rao, Co-ordinator, Media Relations & Dr.Y.D.Ramdas, Dr.BRAU-SKL.